విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ

విశాలాంధ్ర -ఏలూరు : ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈనెల 16వ తేదీన ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్టు తెలిపారు. నవంబర్ 10వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగు తుందని, సజావుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ యం.వెంకటేశ్వర్లు, ఎఫ్ఎల్‌సి పర్యవేక్షకులు, డిఆర్‌డిఎ పిడి డాక్టర్ ఆర్.విజయారాజు,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్నదొర తదితరులు వున్నారు.

ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-తణుకు: ఆహార పదార్థాల తయారీలో హెటల్ వ్యాపారస్తులు సుచి శుభ్రత పాటించాలని ఐఐఈఎస్‌టి (ఇండస్ట్రియల్ ఇంక్యుబేషన్ ఎంట్రీ పెన్యూర్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్) ఫెడరేషన్ ప్రతినిధులు ప్రియాంక భరద్వాజ్, పియూష్ శర్మ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్‌లో గత రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణ

శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆహార పదార్థాల తయారీ విధానంలో ఎన్నో జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉందన్నారు. ఆహార పదార్థాలను ప్యాకింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చేతులకు గ్లౌజ్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కోవిడ్ తదితర కారణాలతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫాస్టాక్ (ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్) విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఐఈఎస్‌టి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చిన ప్రతినిధులు వడ్లాని దాసు, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు, విజయ్ కుమార్, ఆనంద్, శ్యామ్, అపర్ణ, స్వరూప, యశోద, పశ్చిమ ఏలూరు జిల్లాల నుంచి వచ్చిన వ్యాపార సంస్థల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

రేపు దిశ సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) రెండవ క్వార్టర్ సమావేశం శుక్రవారం ఉదయం గం. 11లకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని గోదావరి సమావేశం మందిరంలో దిశ కమిటీ చైర్మన్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అధ్యక్షతన జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. దిశ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఓ ఎండి రజావుల్లా తెలిపారు. వల్లంపట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డెంగ్యూ, మలేరియా, బీపీ, షుగర్ వంటి 9 రకాల రక్త పరీక్షలు

నిర్వహించి 150 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు, ఆపరేషన్ల కొరకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగా కుమారి, సర్పంచ్ తుమ్మూరి మాధవీలత శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి గాది రాజేంద్ర ప్రసాద రెడ్డి, పంచాయతీల విస్తరణాధికారి ఎంవిఎస్ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి టి. శ్రీ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించకుండా సంతకం ఎలా పెడతాం

విశాలాంధ్ర - చాట్రాయి : ఎక్కడికెళ్లినా సమస్యను పరిష్కరించకుండా సంతకం ఎలా పెడతానని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము ఆనందం ప్రశ్నించారు. బుధవారం ఆయన చాట్రాయి మండల వైద్యారోగ్య శాఖ అధికారిణి పై ప్రశ్నల వర్షం కురిపించారు. గత కొన్ని సంవత్సరాలుగా తాను అనారోగ్యంతో బాధపడు తున్నానని తెలిపారు. శస్త్ర

చికిత్స చేసి ప్యాంక్రియాస్ గ్రంధిని కూడా తీసివేసారని, మందులకు నెలకు ఎనిమిది వేల రూపాయలకు పైగా అవుతున్నాయని నిరుపేదనైన తనకు ప్రభుత్వం మందులు , పెన్షన్ ఇప్పించాలని కోరుతూ స్పందనలో అర్జీ పెట్టుకున్నానని వివరించారు. తన సమస్యను పరిష్కరించకుండా సంతకాలు పెట్టమన్నారని ఎలా పెడతాను, ఎందుకు పెడతాను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందనలో అన్ని సమస్యలూ ఈ విధంగానే పరిష్కరిస్తున్నారా అంటూ ధ్వజమెత్తారు.

ప్రజారోగ్య రక్షకుడు జగన్

విశాలాంధ్ర-చాట్రాయి: ప్రజారోగ్య రక్షకుడు జగన్ అని నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు కొనియాడారు. బుధవారం చాట్రాయి మండలం పోతనపల్లి సర్పంచ్ భారతి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేదవారి ఆరోగ్య పరిస్థితులను

తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే నిర్వహించి అవసరమైన వారికి అన్ని రకాల వైద్య సేవలు అందించడం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పెట్టి చరిత్ర సృష్టించారన్నారు. ఈ సభలో ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, చాట్రాయి తాసిల్దార్ విశ్వనాధరావు ఎంపీడీవో దుర్గాప్రసాద్ ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి పోతనపల్లి ఎంపీటీసీ బాణావతు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావులేకుండా రీ సర్వే

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం రీ సర్వే పై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయ్‌కల్లం, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ సంయు క్తంగా పాల్గొని సంబంధిత అధికారులు, సిబ్బందికి రీ సర్వేపై పూర్తి అవగాహన కలుగజేసారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో భూ సర్వే ఖచ్చితమైన నిబంధనలను పాటించా లన్నారు. ప్రభుత్వ స్థలాలు కాని వాటికి మాత్రమే

భూహక్కు పత్రాలను జారీ చేయాలన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నాటికి హక్కు దారులకు లేదా రిజిస్టర్ పత్రాలను సమర్పించిన వారికి భూ హక్కు పత్రాలను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. భూ యజమానులకు తప్పక నోటీసులు జారీ చేయాలన్నారు. అందుబాటులో లేని గృహ యజమానుల ఇంటికి నోటీసును అంటించి రికార్డు చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా పలువురు ప్లానింగ్, డిజిటల్ రెవిన్యూ సెక్రటరీలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. రీ సర్వే స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయ్ కల్లం మాట్లాడుతూ వందేళ్ల తర్వాత భూముల సమగ్ర సర్వే జరుగుతున్నదని, 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష' పథకాన్ని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించినట్టు తెలిపారు. భూ యజమానులకు భూహక్కు పత్రాల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమిషరు, డైరెక్టరు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ బి.కోటేశ్వరరావు, ఏపి రీ సర్వే ప్రత్యేక అధికారి బి.సుబ్బారావు, జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె. చెన్నెయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : రైతు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు, రైతుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలనేదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం మండలం ఎల్

అగ్రహారం రైతు భరోసా కేంద్రంలో జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి తో కలిసి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రం తాడేపల్లిగూడెంలో ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా రైతు పండించిన పతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత సీజన్లో నూతన ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రవేశపెట్టి రైతుకు నష్టం జరగకుండా సత్ఫలితాలను సాధించామ న్నారు. గత సీజన్ల అనుభవాలను అధికారులు దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళను పగడ్బందీగా నిర్వహిం చాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. చెన్నయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజరు టి. శివరామ ప్రసాదు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డియస్ వో యన్ సరోజ, తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి తహశీల్దారు జివి శేషగిరి, రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

20న ఏలూరు నగర ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర -ఏలూరు : ది ఏలూరు నగర ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 20వ తేదీ శుక్రవారం గన్ బజార్ వద్ద నున్న నబి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారులు

ఎ. నాగేశ్వరరావు, ఎం. రంగారావు, కే. మహేశ్వరరావు తెలిపారు. బుధవారం గన్ బజార్ సీఎస్ఐ స్కూల్ సమీపంలో ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గన్ బజార్ క్రిస్టల్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం గం.9 నుండి మధ్యాహ్నం గం.1వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులను సాయంత్రం ప్రకటిస్తామన్నారు. ఈనెల 13వ తేదీన ఆటోనగర్ బి బిట్ లో ఎన్నికలు నిర్వహిస్తుండగా అసోసియేషన్‌కు సంబంధంలేని సుమారు 500 మంది కిరాయి మనుషులు మాజీ అధ్యక్షుడు మాగంటి నాగభూషణం ప్రోద్బలంతో బేతపూడి కిరణ్ కుమార్ సహకారంతో పోలింగ్ కేంద్రంలోకి అక్రమంగా చొరబడి బ్యాలెట్ పేపర్లను ఎత్తుకుపోయి ఇంకు సీసాలు పారబోసి ఎన్నికలు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారుల మైన మమ్మల్ని చంపేస్తామని దౌర్జన్యం చేసి ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఓటు వేస్తే నరికి వేస్తామంటూ పెద్దపెద్ద కేకలు వేస్తూ బారికేడ్లను, టెంట్లను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న వారిపై పోలీస్ శాఖ, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఈనెల 20 తేదీన జరిగే ఎన్నికలు పోలీస్ ప్రొటెక్షన్‌తో నిర్వహిస్తామని ఓటర్లు ఎటువంటి భయభ్రాంతు లకు లోనుకాకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పేదల ఇళ్ళ నిర్మాణం... అదో మహద్భాగ్యం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ప్రజా ప్రతినిధిగా పేదల సొంతింటి కలను నెరవేర్చగల గడం అదో మహద్భాగ్య మని, తాను గతంలో బువ్వనపల్లి సర్పంచిగా , నాటి ఎమ్మెల్యే చెఱకు వాడ శ్రీ రంగరాజు ప్రోత్సాహం తో చేసిన పేదింటి ఇళ్ళ నిర్మాణాలు గొప్ప తృప్తిని కలిగించా యని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు అన్నారు.

బుధవారం ఉంగుటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రస్తావించిన పలు అంశాలకు ఓర్పుతో నేర్పుతో బదులిచ్చిన తీరు ఆయన చాకచక్యానికి అద్దం పట్టింది. ఇళ్ల నిర్మించుటలో ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించాల న్నారు. తాను గతంలో సర్పంచ్‌గా ఉండగా ఇళ్ల నిర్మాణం చేయడంతో మంచి పేరు వచ్చిందని, మీరు కూడా మంచి పేరు రావాలంటే ప్రజా ప్రతినిధులు ఇళ్ళ నిర్మాణంలో ప్రోత్సహించా లన్నారు. ఉప్పాకపాడు జనసేన ఎంపీటీసీ ఇంటి మంగరాజు, చేబ్రోలు తెలుగుదేశం సర్పంచ్ రాందే లక్ష్మి సునీత సమావేశంలో చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా ఆలకించారు. బల్క సెంటర్ నిర్వహణలో ఇబ్బందులు గురించి సర్పంచ్ లక్ష్మీ సునీత తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే వాసు బాబు స్పందించి ఉంగుటూరు పశు గణాంక అధికారి డాక్టర్ మల్లిపూడి చిన్న బాబురావు పరిశీలించి ఇబ్బందులను తెలుసుకోమన్నారు. పలు గ్రామాలలో రక్షిత మంచినీటి ట్యాంకులు శిథిలావస్థకు చేరాయని, మంచినీటి సమస్య పరిష్కరించాలని సర్పంచులు గౌతు రాము, తమ్మిన శ్రీను, వాస్కా కుమార్ రాజు తదితరులు కోరారు. సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన పలు అంశాలను చర్చించారు.

పాస్‌పోర్టు పోయినది

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన **ఓగిరాల రాజమ్మ, భర్త అబ్రహం** అను నాకు పాస్‌పోర్టు కలదు. పాస్‌పోర్టు నెంబర్ **T 8562263** గల పాస్‌పోర్టును **ది.13-10- 2023వ** తేదీన జిరాక్స్ నిమిత్తం ఒరిజినల్ పాస్‌పోర్టును బ్యాగులో పెట్టుకుని ఆముదాలపల్లి నుండి నిడమర్రు సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల నా అడ్రస్సుకు అందజేయగలరు.

ఓగిరాల రాజమ్మ, భర్త అబ్రహం
డోర్ నెంబర్:1-43/1, ఆముదాలపల్లి గ్రామం
నిడమర్రు మండలం, ఏలూరు జిల్లా 534406
సెల్ నెంబర్: 9951855389.

పుస్తక పఠనం అలవరచుకోవాలి

నగర మునిసిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ

విశాలాంధ్ర-ఏలూరు: ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక రామ చంద్రరావు పేట శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద విశాలాంధ్ర మొబైల్ బుక్ హౌస్‌ను కమిషనర్ వెంకటకృష్ణ ప్రారం భించారు. ఈ



సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా అభ్యుదయ భావాలతో ప్రజలకు అవగాహన కలిగే విధంగా పుస్తక రూపంలో అనేక విషయాలు ప్రచురిత మవుతున్నాయని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, అధునాతన భావాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలనేది ప్రధాన లక్ష్యంగా ఏర్పడిందన్నారు. ఆధ్యాత్మిక భావాలతో పాటు విభిన్న భావాలతో ఆధునికతతో కూడిన విషయాల్లో కూడా పొందుపరిచి పుస్తక రూపంలో సమగ్ర సమాచారంతో ప్రచురించడం అభినందనీయం అన్నారు. నేడు పిల్లలలో పఠనాశక్తిని పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నేడు మన అందరిలో బుక్ కల్చర్ తగ్గి లుక్ కల్చర్ పెరిగిందన్నారు. బుక్ కల్చర్ పెంపొందించడానికి, మానవ ఇతిహాసానికి, మానసిక ఎదుగుదలకు, వ్యక్తిత్వ పరిపూర్ణ వికాసానికి పుస్తకం పఠనం దోహదపడుతుందన్నారు. అభ్యుదయ భావాలతో, సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళుతున్న విశాలాంధ్ర బుక్ హౌస్ యాజమాన్యాన్ని అభినందించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 1952లో విశాలాంధ్ర ప్రారంభం తరువాత కొద్ది కాలానికే బుక్ హౌస్ ప్రారంభించి విప్లవ సాహిత్యంతో పాటు, సమాజానికి ఉపయోగపడే సాహిత్యంతో ప్రజల అభిరుచులకు, ఆకాంక్షలకు అనుగుణంగా పుస్తకాలు ప్రచురించడంలో విశాలాంధ్ర బుక్ హౌస్ కృషి చేస్తుందన్నారు. ఆధ్యాత్మిక పుస్తకాలతో పాటు, సమాజానికి ఉపయోగపడే అనేక రకాలైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పుస్తకాలను చదవడం ద్వారా ఆలోచనా శక్తిని పెంపొందించుకోవచ్చని, ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, విశాలాంధ్ర ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో బెజవాడ బ్రహ్మయ్య, రిపోర్టర్ మట్టా మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలి

విశాలాంధ్ర-ఇరగవరం: విద్యుత్ ఛార్జీల బాదుడుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వచ్చే ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని సీపీఐ మండల కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పెరిగిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామన

వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ట్రూఅప్ సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు భారీగా వసూళ్లు చేస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాలుగేళ్ళలో రూ. 25 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజల నెత్తిన మోపారన్నారు. ఈ నెల కరెంట్ బిల్లులో యూనిట్‌కు 80 పైసలు చొప్పున పెంచి జనం నెత్తిన గుదిబండ మోపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అడ్డాల సత్యనారాయణ, గిద్దా సూర్యనారాయణ, కుడిపూడి వెంకరెడ్డి, కాటూరి రాముడు, మకినీడి రామకోటి తదితరులు పాల్గొన్నారు.

బొంత జయమ్మ సేవలు నిరుపమానం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: సీపీఐ పేరంపేట గ్రామ కమిటీకి బొంతా జయమ్మ సేవలు మరువలేనివని సీపీఐ మండల కార్యదర్శి జేవి రమణ రాజు అన్నారు. బుధవారం పేరం పేట గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ సభ్యురాలు బొంతా జయమ్మ (50)అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా జె.వి. రమణ రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుంచే వసంతరావు,పేరంపేట గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యుడు కలపాల శ్రీరాములు, తాళ్లూరి నాగరాజు తదితరులు జయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయమ్మ పేరంపేట గ్రామ కమిటీకి 20 సంవత్సరాలుగా ఎనలేని సేవలందించి, పేరంపేటలో జరిగిన భూపోరాటంలో విశేష సేవలందించినట్లు రమణ రాజు తెలియచేశారు. ఈ సందర్భంగా జయమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చించినాడలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకొల్లు వైసీపీ నియోజకవర్గ

ఇన్‌చార్జి గుడాల గోపి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. రోగులకు సరైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు

విశాలాంధ్ర-ఏలూరు: దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారీ ఆదేశాల మేరకు అర్హులైన శారీరక దివ్యాంగులకు అందజేసేందుకు మూడు చక్రాల సైకిళ్ల ను సిద్ధం చేస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఉపసంచాలకులు జీసిహెచ్ ప్రభాకర్ తెలిపారు.బుధవారం కోట దిబ్బలో మూడు చక్రాల సైకిళ్ల అమరిక పనులను ఉపసంచాలకులు పరిశీలించారు. ఈ పనులు ముగిసిన అనంతరం

అర్హులైన శారీరక దివ్యాంగు లకు ట్రై సైకిళ్ళు అందజేయనున్నట్టు తెలిపారు.

నేడు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశం ఈనెల 19వ తేదీ గురువారం ఉదయం గం.10. 45లకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశపు హాలులో నిర్వహించనున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు.

వలంటీర్ వ్యవస్థ దుర్వినియోగం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర -ఏలూరు: వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ తీవ్రఇక్కట్ల పాలు చేస్తున్నదని అన్నారు. బాధితులు ప్రశ్నిస్తే సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు అండగా ఉన్నారని వాలంటీర్లు రెచ్చిపోతున్నారని వీరిని నియంత్రించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా మేలైన సేవలు అందిస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని ఆచరణలో మాత్రం విఫలం చెందారని విమర్శించారు. వాలంటీర్లు మహిళలు, బాలికలపై అత్యాచార యత్నాలు చేస్తున్నారని దీనికి ఉదాహరణ దెందులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై పలుమార్లు వాలంటీర్ అత్యాచారం చేయడం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి వాలంటీర్ల వ్యవస్థను సరైన గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

తోట సత్యవతి కుటుంబానికి కోనాల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఆలిండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ నాయకులు, బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ అసోసియేషన్ ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట సూర్యనారా యణ తల్లి తోట సత్యవతి (85) మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్ర సంతా

పాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.బుధవారం తాడేపల్లిగూడెం బ్యాంకు కాలనీలో సత్యవతి నివాసంలో ఆమె కుటుంబ సభ్యులను, సూర్యనారాయణను పరామర్శించి సత్యవతి మృతికి సానుభూతిని వ్యక్తం చేసి సత్యవతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర - గణపవరం: వరి పండించే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని వరి పంటలో రకాల ఎంపికలో జాగ్రత్త తీసుకో వాలని, తప్పనిసరిగా

వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారి జడ్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గణపవరం మండలం అప్పన్నపేట గ్రామంలో డాక్టర్ వైయస్సార్ గుడ్ అగ్రో కల్చరల్ ప్రాక్టీసెస్ (పొలంబడి)కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు వరి పంటలు కోతల ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం సహాయ వ్యవసాయ సంచాలకులు పి మురళీకృష్ణ మాట్లాడుతూ వరి పంటపై దిగుబడికి దోహదం చేసే అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్పంచ్ నక్కా సూరి బంగారయ్య, ఎంపీటీసీ కొల్లి సత్యనారాయణ, ఎన్ సుధాకరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -కైకలూరు : రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు గుర్తించి పరిష్కరించి 14 రకాల వైద్య పరీక్షలుతో పాటు 172 రకాల మందులను అందుబాటులోకి

తీసుకువచ్చి నేడు ఉచితంగా అందిస్తున్న ఘనత జగన్ దని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు-3 గ్రామ సచివాలయ పరిధిలోని ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి జగనన్న జలకళ పథకం

విశాలాంధ్ర- ఉంగుటూరు : రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న జలకళ పథకాన్ని ప్రవేశపెట్టారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు అన్నారు. బుధవారం ఉంగు టూరు తహసీల్దార్ కార్యా లయ ఆవరణలో జగనన్న జలకళ మోటార్లను రైతులకు ఎమ్మెల్యే అంద

జేశారు. నియోజకవర్గంలో 235 బోర్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, 159 బోర్లు నిర్మాణం జరిగాయని, 45 బోర్లకు మోటార్లు, పంపులు వచ్చాయన్నారు. మిగతా బోర్లు కూడా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. మెట్ట ప్రాంతంలో వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు కరెంట్ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోరిపల్లి జయలక్ష్మి, సొసైటీ చైర్మన్ యెలిశెట్టి పాపారావు బాబ్జి, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధ్యక్షులు పుప్పాల గోపి, ఎంపీడీవో ప్రేమాన్విత, తహసీల్దార్ ఏవి రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

రాజారామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: నవంబర్ 9న నిర్వహించబోయే రాజా రామ్మోహన్ రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్‌ను ఆర్డీవో దాసి రాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆశయంతో చింతలపాటి మూర్తిరాజు అనేక విద్యాసంస్థలను స్థాపించారని

తెలిపారు. భీమవరంలో కూడా ఈ కళాశాలతోపాటు హైస్కూల్స్ కూడా స్థాపించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ విద్యాసంస్థలన్నీ అభివృద్ధి పథంలో ఉన్నాయని స్వర్ణోత్సవాలు జయప్రదం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజేఎస్ ప్రసూనా మాట్లాడుతూ 1973లో ఈ కళాశాల స్థాపించబడిందని, ఎంతోమంది ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సిబ్బంది అభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని, ఈ స్వర్ణోత్సవాలకు ఒక కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నవంబర్ 9 వరకు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, ధనుంజయరావు, పి.అమూల్య రావు, ఇందుకూరి ప్రసాదరాజు, బిహెచ్ వేంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

విశాలాంధ్ర-వీరవాసరం: ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, గత నాలుగేళ్ల పాలనలో 98 శాతానికి పైగా హామీలను అమలు చేశామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు.

మండలంలోని జోన్నలపాలెం -2, మడుగుపోలవరం లంక గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి గత నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి జరిగే విధంగా నవరత్న పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి సంక్షేమం, వాడవాడల అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇచ్చినట్టు తెలిపారు. ఎక్కువ శాతం మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు జరుపు కుంటున్నారని, ఇళ్ల స్థలాలు పొందిన మిగిలిన వారు కూడా త్వరితగతిన గృహాలు నిర్మించుకుని సొంతింటి కలను నిజం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, పార్టీ మండల కన్వీనర్ కడల ధర్మారావు, సర్పంచ్ లు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖననం చేసేందుకూ కష్టాలేనా?

అడవిలా మారిన మార్టేరు శ్మశాన వాటిక

విశాలాంధ్ర - పెనుమంట్ర: ఎంతటి వాడైనా.... ఎంత గొప్పగా జీవించినా కడకు కైలాసగిరికి చేరాల్సిందే. ఆ ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉంది. అలాంటి స్మశాన వాటికల అభివృద్ధికి పథకాలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో స్మశాన వాటికలో కాలు

మోపే పరిస్థితి కనిపించడం లేదు. తుప్పలు, పచ్చగడ్డి, పేరుకుపోయి అడుగు పెట్టేందుకు వీలు లేకుండా ఇబ్బందుల నడుమ దళిత స్మశానవాటికలు దర్శనమిస్తు న్నాయి. ఎస్సీ స్మశాన వాటికల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సప్లై నిధులు ఉన్నప్పటికీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎవరైనా చనిపోతే ఖననం చేసేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్మశాన వాటికల అభివృద్ధి, వాటి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకుని ఇబ్బందులు తొలగించాలని దళితులు, దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అడవిలా మారిన మార్టేరు స్మశాన వాటిక అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడవలసి ఉంది.

సామూహిక కుంకుమ పూజలు

విశాలాంధ్ర - నిడమర్రు: దసరా మహోత్సవాల్లో భాగంగా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ దేవత శ్రీ పడలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయాన్ని నగదుతో అలంకరించారు. ఆలయం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈనెల 20వతేదీ శుక్రవారం మూలా నక్షత్రం అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిస్తారు. ఆరోజు పిల్లలతో సరస్వతి పూజ నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య తెలిపారు.

వంగ సూరన్నను పరామర్శించిన జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం గ్రామ వాస్తవ్యులు వంగ సూరన్న తల్లి వంగ మంగతాయారు ఇటీవలే మరణించారు. బుధవారం వారి కుటుంబసభ్యుల్ని కలిసి ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పత్సమట్ల ధర్మరాజు

పరామర్శించారు. ఆయనతో పాటు తోట శ్రీను,తానేటి జోగేశ్వరరావు, వడ్లమూడి రాంబాబు,చంటి, నేపల లోకేష్,బాలు, గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

వావిలాల దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తణుకు: శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక పాతూరు పిల్లకాలువ గట్టున గల పుంతల ముసలమ్మ అమ్మవారికి బుధవారం వావిలాల వెంకట రమేష్, సరళాదేవి దంపతుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం

భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మావిలాల పవన్ కుమార్, శాంతి ప్రసన్న దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్ర బాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుతూ మండలంలో దిప్పకాయలపాడు గ్రామంలో నిమ్మగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో 108

కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలను నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, యనమదల ప్రసాద్, గెడా గెరటయ్య, పారేపల్లి రామారావు, తోట వీరబాబు, కాకర్ల శేషు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శేషారత్నం, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, గెడ నాగబాబు, బొమ్మ నాగ గంటలయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, గంగుల నాగు, లీలా కృష్ణ, తేజ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి క్షేత్రంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర -కైకలూరు : మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానంలో నాల్గవ రోజు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీ

అమ్మవార్లకు నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, గులాబీ పుష్పార్చన, లలిత సహస్ర నామ కుంకుమ పూజ మొదలగు విశేష పూజలు భుజబలపట్నం వాస్తవ్యులు ముదునూరి వెంకట శ్రీనివాసరాజు, నాగజ్యోతి గార్లచే ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీ పేటేటి పరమేశ్వర శర్మ అధ్వర్యంలో జరిపించి వారికి శేషవస్త్రములు సత్కరించి అనంతరం తీర్థ ప్రసాదములు అందచేసినారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారని భక్తులు, భవానీలు, అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఒక చేత్తో ఇచ్చి...మరో చేతితో లాక్కుంటున్నారు

విశాలాంధ్ర - పాలకొల్లు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో కుటుంబాలన్నీ చితికిపోయాయని, మహిళల్లో సంతోషమే లేకుండా పోయిందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. బుధవారం ఆయన పాలకొల్లు లో మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వం

పేరుకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటుందని, ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఒక చేత్తో ఇచ్చి, మరో చేత్తో లాక్కుంటున్నారంటూ విమర్శించారు.

త్వరలో కమాండ్ కంట్రోల్ సెంటర్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : స్మార్ట్‌సిటీ పర్యవేక్షణలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ)ను త్వరలోనే పునరుద్దరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్మార్ట్‌సిటీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో, నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు చెప్పారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన ఐసీసీసీని పునరుద్ధరించే అంశంపై బుధవారం సాయంత్రం తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.98 కోట్ల వ్యయంతో అత్యంత

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌సెంటర్ నిర్వహణ చేసేందుకు మూడు ఏజన్సీలతో మాట్లాడామన్నారు. ఇందులో ఒక ఏజన్సీని ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బెంగుళూరు, పరిదాబాద్, గురుగామ్ వంటి స్మార్ట్‌సిటీలలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లను కూడా ఓ సంస్థ సమర్థవంతంగా నిర్వహిస్తోందని, ఇక్కడ కూడా ఆ సంస్థకు అప్పగించే అంశంపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్మార్ట్ సిటీ నిబంధనల మేరకు సంబంధిత సంస్థతో చర్చించాలని ఆయన అధికారులకు సూచించారు. సాధ్యమైనంతత్వరగా ఐసీసీసీ పునరుద్దరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి వెంకట్రావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అయ్యప్పమాల ధారణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు,దక్షిణపు వీధిలో వేంచేసియున్న శ్రీ మార్కం దేయ ఓంకార విశ్వేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వార్ల దేవస్థానంలో బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అయ్యప్ప మాల ధారణ ధరించారు. అయ్యప్ప మాల దారణ తీసుకున్న అనంతరం అర్చకులు కందుకూరి వెంకట కన్నబాబు, కందుకూరి వాసుదేవ శర్మ అధ్వర్యంలో కలెక్టర్

ప్రసన్న వెంకటేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత శ్రీ అయ్యప్ప మాలధారణ తీసుకోవటానికి ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్‌కు ఆలయ చైర్మన్ కె. జనార్దన్ రావు,స్థానిక కార్పొరేటర్ కర్రీ శ్రీను,ఈవో డి శంకర్రావు, ధర్మకర్తలు కె. సాయి, డి. కమల, టి.రమేష్, ఎం.గంగాధర్‌రావు, బుచ్చిరాజు, తహశీల్దార్ సోమశేఖర్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం గురుస్వామి తడికిమళ్ళ ప్రసాద్ సమక్షంలో ఆలయ అర్చకులు కందుకూరి వెంకట కన్నబాబు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు సంప్రదాయబద్ధంగా శ్రీ అయ్యప్ప మాలధారణ ధరింపచేశారు.

నేడు అమృత కలస యాత్ర

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : అమృత కలశ యాత్ర ర్యాలీ గురువారం కొయ్యలగూడెం పట్టణంలో ఎంపీపీ గంజిమల రామారావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల నుండి సేకరించిన అమృత కలశంలోని మట్టిని, బియ్యాన్ని ఒక కలశంగా చేసి జాతీయ పతాకములతో ర్యాలీ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, మండల పరిధిలో ఉన్న అధికారులు, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలు గ్రామ సచివాలయాల సిబ్బంది,వాలంటీర్లు పాల్గొనాలన్నారు.

చిన్నంపేటలో బాబుతో నేను

విశాలాంధ్ర - చాట్రాయి : చిన్నంపేటలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అత్తులూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెదేపా చిన్నంపేట గ్రామ కమిటీ బాబుతో నేను

కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కక్షతో అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని నాశనం చేసాడన్నారు. 36 కేసుల్లో 11 చార్జీ షిట్ లు అదనపు చార్జీ షిట్ లు రూ.46 వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ 10 సంవత్సరాలుగా బైలు మీద తిరుగుతున్నాడని గుర్తుచేసారు.ప్రతి శు క్రవారం ఏసీబీ కోర్టులో హాజరవాల్సి ఉన్న తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని వాయిదాలు వేస్తూ పబ్బం గడుపుతున్నా రన్నారు. చేయని నేరానికి చంద్రబాబుని అరెస్టు చేసి జైల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా ఆయన ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మరిడి చిట్టిబాబు సీనియర్ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి మందలపు జగదీష్ చిన్నంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నం పుల్లయ్య అప్పారావు బాజీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమం ద్వారా పేదలందరూ ఉచితంగా వైద్య సేవలు అందుకునే అవకాశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ కల్పించారని శాసనసభ్యులు జ్యోతుల

చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో మండల అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి చంటిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చేతుల మీద బాలమృతం కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల రామస్వామి, కిర్లంపూడి ఎంపీపీ తోటరవి, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

వెలగదుర్రులో బాబుతో నేను

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రారంభించిన బాబుతో నేను కార్యక్రమం మండలంలోని వెలగదుర్రులో నిడద వోలు నియోజకవర్గ టిడిపి

ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత గ్రామంలో రచ్చబండ నిర్వహించి, ప్రజల సంఘీభావం కొరకు ఇంటింటికి నాయకులు తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి మండల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గా రావు వెల్లడించారు. దేవరపల్లి మండల

పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. దేవరపల్లి మండల పరిషత్‌లో అన్ని గ్రామాలలోనూ దాదాపు సిసి రోడ్లు నిర్మించామని ఎంపీపీ దుర్గారావు వెల్లడించారు. ఇందిరమ్మ కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. తహసీల్దారు రామకృష్ణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల్లో లేని విధంగా రెవెన్యూలో అనేక విప్లవాతకమైన మార్పులను ప్రభుత్వం తీసుకొని వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడిని నిలిపివేయాలి

విశాలాంధ్ర- రాజ్యమహేంద్రవరం రూరల్ : గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడిని నిలిపివేయాలని, యు.ఎన్.ఓ తీర్మానం ప్రకారం పాలస్తీనా భూభాగాల నుండి ఇజ్రాయెల్ వైదొలగాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి

తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఏ వి రమణ డిమాండ్ చేశారు. అక్టోబర్ 16, 17 తేదీలలో సాగుతున్న రాష్ట్ర వ్యాపిత నిరసన ప్రదర్శనల కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోకవరం బస్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ప్రజలనుద్దేశించి ఏవీ రమణ, కే జోజి మాట్లాడుతూ తమ మాతృభూమి కోసం పోరాడుతున్న పాలస్తీనా ప్రజల అధికార సంస్థ " హమస్ " తమ పోరాటం బతికే ఉందని ఎలుగెత్తి చాటేందుకు అక్టోబర్ 7న దురాక్రమణ దారైన ఇజ్రాయెల్‌పై చేసిన దాడిని సాకుగా తీసుకుని, ఇజ్రాయెల్ అమెరికా పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల మద్దతుతో గాజాలో నివసిస్తున్న పాలస్తీయన్లకు సామూహిక శిక్ష విధించేందుకు బాంబు దాడులకు తెగబడిందన్నారు. ప్రజాస్వామిక వాదులు న్యాయాన్ని,శాంతిని ప్రేమించే ప్రజలు ఖండిస్తూ పాలస్తీనియన్లకు అండగా నిలవాలని కోరారు. నగర నాయకులు డి శ్రీనివాసరావు, వాసంశెట్టి భద్రం, కే అప్పల రాజు, సిహెచ్ సతీష్, తూర్పుగోదావరి జిల్లా కేసరి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీను, అప్పారావు, రాంబాబు,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్

విశాలాంధ్ర - మండపేట : మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని బొటనీ, జువాలజీ విభాగంలోని విద్యార్థులను వివిధ రకాల గ్రూపులుగా

విభజించారు. కొర్రలు, రాగులు, సజ్జలు, ఊదలు, వరిగెలు, సాములు, అరికెలతో విద్యార్థులు దాదాపు 30 రకాల వివిధ వంటకాలు తయారు చేశారు. వీటిలో రాగిసంగటి, సజ్జల చపాతి, సామల బిర్యానీ, సామల పులిహోర, కొర్రల ఫ్రైడ్ రైస్, ఊదల టిక్కీ కొర్రల బిర్యానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని కళాశాల సిబ్బంది, విద్యార్థులు రుచి చూశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ నిర్ణేత బృందాలను ఏర్పాటు చేశారు. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వృక్షశాస్త్రం విభాగ అధ్యాపకులు చాపల అభినయ్, జంతుశాస్త్ర అధ్యాపకులు అరికెంటి ఆనంద్‌రావు సంయుక్తంగా నిర్వహించారు.

సూర్యకిరణ్‌ను అభినందించిన కరణం సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - శంఖవరం : జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మేడిశెట్టి సూర్యకిరణ్‌ను నియమిస్తూ మంగళవారం ఆదేశాలు వచ్చినట్లు కరణం సుబ్రహ్మణ్యం తెలిపారు. మేడిశెట్టి సూర్యకిరణ్ మెగా ఫ్యామిలీ అభిమాని కొణెదల చిరంజీవి, నాగబాబు, పవన్ కళ్యాణ్, రామచరణ్ తేజ్, అల్లు అర్జున్ అభిమానిగా గతంలో మెగా ఫ్యామిలీకి సంబంధించిన అభిమానసంఘాలలో అనేక స్థాయిలలో సమర్థవంతంగా పదవు లను నిర్వహించారు. జిల్లా

చిరంజీవి యువత అధ్యక్షులుగాను, రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శిగాను, మెగా ఫ్యామిలీ మీద అభిమానంతో అనేకసార్లు చిరంజీవి, పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కరోనా సమయంలో ఉచితంగా జిల్లా స్థాయిలో ఆక్సిజన్ అందజేత, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్య కిరణ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - మామిడికుదురు : శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరం మల్లాయి పాలెంలోని శ్రీ సీతా రామ మందిరం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవార్లను శాకాంబరీ దేవిగా భావించి కూరగాయ లతో సుందరంగా అలంకరించి ప్రత్యేక

పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలులో బాగంగా ఈ నెల 20వ తేదీన ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ తగు ఏర్పాట్లు చేశారు.

ఆరోగ్య సురక్షలో 604 మందికి వైద్యం

విశాలాంధ్ర-పెరవలి : పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కాచర్ల సీతారాం ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా భావించి ఆరోగ్య సురక్ష

కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అవసరమైన ప్రతీ ఒక్కరు ఈఅవకాశాన్ని వినియోగించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో 604 మంది పాల్గొన్నారని, 20 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తేజశ్రీ తెలిపారు.

నివాసయోగ్యంగా లేని ఇళ్ల స్థలాల పరిశీలన

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురంలో వడ్లవాని చెరువు వద్ద ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలు నివాస యోగ్యంగా లేవని గ్రామస్థులు, లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కే మాధవిలతకు ఫిర్యాదు చెయ్యగా.. కలెక్టర్ ఆదేశాల మేరకు గనులు, భూగర్భ శాఖ సాంకేతిక నిపుణులు విగ్నేష్ తన బృందంతో కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. సర్వే నంబర్

126/1ఎ 5 ఎకరాల 50ట్లులో 2020వ సంవత్సరంలో 189 మంది లబ్ధదారులకు పట్టాలు ఇచ్చిన సంగతి విధితమే. అప్పటి నుంచి ఈ స్థలం నివాస యోగ్యానికి అనుకూలంగా లేదని ఇల్లు నిర్మించుకోవడానికి రాతి ప్రదేశం కావడంతో అనుకూలంగా ఉండదని స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు, లబ్ధిదారుల ఆలోచన మేరకు పట్టుబట్టడంతో ఫలితం లభించకపోయినప్పటికీ ఆ ప్రతి ప్రజాప్రతినిధితో పాటు మరికొందరు ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తలారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవతో స్థానిక తహసిల్దార్ అభ్యర్థన మేరకు బుధవారం మైన్స్ శాఖ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలించి నివాసయోగ్యంగా లేదని అందరి అభిప్రాయాలను సేకరించి నివేధికను ఉన్నతాధికారులను పంపిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల సమక్షంలో మూడు చోట్ల జేసీబీతో మట్టి నమునాలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు విగ్నేష్ తెలిపారు. అనంతరం మండలంలోని రాజంపాలెం గ్రామంలోని మాధవాయకొండ పై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. మాధవాయి కొండ అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయని వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. డీ టీ. కృష్ణ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు,సర్వే బృందం రవి, ప్రజా ప్రతినిధులు కూసం రామ్మోహన్ రెడ్డి, ఏస్కె వలి, దాసరి కుటుంబరావు, కప్పల వరలక్ష్మీ, గెల్లా శ్రీను, వింజమూరి సుబ్బారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్న తరుణంలో తమ నేతలను అక్రమ అరెస్టులు చేసి తమ ఉద్యమాలు ఆపలేరని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. మండలంలోని సంపత్ నగరం గ్రామంలో బుధవారం జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబును ఇరికించిన తీరును ప్రజలకు వివరించడానికి బాబుతో నేను అనే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు,జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కందుల బాబు రాయుడు,నాయకులు బచ్చు ప్రసాద్,కొల్లం రత్నం, బత్తుల త్రిమూర్తులు,నూనె వెంకన్న, మద్ధిరెడ్డి వెంకటేశ్వరరావు,చిత్రిప్రోల్ల పద్ధరాజు, సోడసాని త్రిమూర్తులు,కొనే చిన్నబాబు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో "రోబో ఫెస్ట్-2023"

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రోబో టెక్నికల్ రేస్ ఈవెంట్ "రోబో ఫెస్ట్ -2023" నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోబో ఫెస్ట్-2023 ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్‌లో రోబో రేస్ జరిగింది. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ టెక్నికల్ ఈవెంట్‌కు 15 కళాశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 32 రోబోలతో రేస్ నిర్వహించి తమ సత్తా చాటుకున్నారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనాగీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖపట్నంకు చెందిన డేటా ప్రో కంప్యూటర్స్ సీనియర్ లీడ్ బీవీ రాజు మాట్లాడుతూ ఎ అనే అక్షరం యాపిల్‌కు కాదు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని సూచిస్తుంది అని అన్నారు. ఏఐ ప్రస్తుత ప్రపంచ దృష్టాంతాన్ని ఎలా మారుస్తుందో కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన రోబోటిక్స్ క్లబ్ ఫౌండర్, ఫ్యాకల్టీ అడ్వైజర్ పిజై కృష్ణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు తమ రోబోలతో పోటీలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు డాక్టర్ నాయుడు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇన్చార్జిమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్ కుమార్, ఏఐ డీన్ సిద్ధార్థ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తోట విజయాన్ని కాంక్షిస్తూ టన్నుపూలతో పూజలు

విశాలాంధ్ర - మండపేట : పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వీరాభిమాని, ప్రధాన అనుచరుడు అంజూరి శ్రీనివాస్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మండపేట నియోజకవర్గంలో భారీ విజయంతో ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం ఏర్పాటయ్యే జగన్ ప్రభుత్వంలో

మంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలని కాంక్షిస్తూ ఆయన సతీమణితో కలిసి శ్రీవిజయదుర్గ అమ్మవారికి టన్ను పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు పాటిమీద వున్న ఆలయంలోని అమ్మవారిని ఆయన చామంతి, బంతి వంటి వివిధ రకాలైన టన్ను పువ్వులతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మకు ఆయన 100 కేజీల బియ్యాన్ని అందజేశారు.

క్రోమా వార్షిక 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: టాటా ఎంటర్‌ప్రైజ్ అయిన క్రోమా, తమ వార్షిక , భారీ 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' ప్రచారం తో తిరిగి వచ్చింది. క్రోమా స్టోర్స్ మరియు క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్ కామ్ అంతటా గృహోపకరణాలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్‌లు మరియు మరిన్ని విభాగాలలో డీల్‌లు మరియు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆఫర్‌లు 25 అక్టోబర్ 2023 వరకు అందుబాటులో ఉంటాయి.

అదనంగా, జీవితకాలంలో ఒకసారి మాత్రమే అన్నట్లుగా , క్రోమా నుండి కొనుగోలు చేసే కస్టమర్‌లు స్టోర్‌లలో లక్కీ డ్రా ద్వారా కిక్ ఈ వీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను గెలుచుకునే అవకాశం ఉంది. క్రోమా రాష్ట్రవ్యాప్తంగా 13 ప్లస్ స్టోర్‌లు క్రోమా డాట్ కామ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు రాష్ట్రంలోని శక్తివంతమైన కమ్యూనిటీల నుండి అందుతున్న అద్భుతమైన స్పందన ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

సమస్యలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - నిడదవోలు : ఎంతోకాలంగా పరిష్కారం కాని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సమస్య పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. నిడదవోలు మండ లం స్థానిక శ్రీ కొత్తపల్లి శ్రీ రాములు కనకమ్మ లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ

సిఫారసులకు ప్రాధాన్యత ఇచ్చే వారని,టీడీపీ కార్యకర్తలకే లబ్ధి చేకూరేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశు ద్ధి తో పనిచేయాలనే లక్ష్యం దిశగా జగనన్న కు చెబుదాం, 1902 ద్వారా అర్జీలను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహులు, ఆర్డీవో ఎస్. మల్లిబాబు , అధికారులు పి.జగదంబ, ఎస్ జి టి సత్య గోవింద్, ఏ. ముఖ లింగం, ఎన్ వి సత్యనారాయణ, కె. విజయ కుమారి, జీ. పరశురామ్, జిల్లా మండల, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.